# అభివృద్ధి చేశాం...

# ఆశీర్వదించండి..

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం..

- గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్దే
- అన్ని వర్గాల మద్దతు సీఎం కేసీఆర్కే..
- తెలంగాణలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్
- కాంగ్రెస్ను నమ్మి మోసపోవద్దు..
- కర్ణాటకలో 5 గంటలు కరెంటుకు దిక్కులేదు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్లో ఎన్నికల ప్రచారం



**మణుగూరు, నవంబర్03(కెరటం ప్రతినిధి)**

అభివృద్ధి చేశామని... మరోమారు ఆశీర్వదించాలని, రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని, గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్దేనని, అన్ని వర్గాల మద్దతు సీఎం కేసీఆర్కే ఉందని, తెలంగాణలో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత సీఎం కేసీఆర్దేనని, కాంగ్రెస్ను నమ్మి మోసపోవద్దని, కర్ణాటకలో 5 గంటలు కరెంటుకు దిక్కులేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్ ఏరియాలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత మహిళలు స్థానిక ప్రజలు వారికి మంగళహారతులతో ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల మద్దతు సీఎం కేసీఆర్కే ఉన్నదని ఎన్నికలలో గెలిచి అధికారంలోకి రానున్నదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్దని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి అన్నారు. రైతుబంధు, రైతు బీమా వేసేయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ కరెంటు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు రాష్ట్రలో పంటల దిగుబడును గణనీయంగా పెరిగిన దేశానికి అన్నం పెట్టే స్థితిలో తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. రైతులకు రైతుబంధు బిచ్చమని రేవంత్ రెడ్డి ఎగతాళి చేస్తున్నాడని రైతుల ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని సూచించారు. రైతుబంధుతో ప్రజాధనం వృధా అని అనేందుకు ఉత్తంకుమార్ రెడ్డికి సిగ్గుండాలి అన్నారు. 30 తేదీన జరిగే ఎన్నికలలో కారు తనను గెలిపించాలని ఆయన కోరారు.



### నియోజకవర్గాల వారిగా మొదటి రోజు నామినేషన్ల వివరాలు...

| నియోజకవర్గం | దాఖలైన నామినేషన్లు |
|---|---|
| 110 - పినపాక | నిల్ |
| 111- ఇల్లందు | పోలే బోయిన రవి, స్వతంత్ర అభ్యర్థి |
| 117- కొత్తగూడెం | 1. గుండపనేని సతీష్, స్వతంత్ర అభ్యర్థి<br>2. ఇమంది ఉదయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి |
| 118-అశ్వారావుపేట | నిల్ |
| 119- భద్రాచలం | నిల్ |

## సీఎం పర్యటన దృష్ట్యా పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

- 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ట్రాఫిక్ మళ్ళింపు
- కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**కొత్తగూడెం, నవంబర్03(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్న ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా భద్రతా కారణాల దృష్ట్యా 4 గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ మళ్ళింపులను విధించడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. 05.11.2023 మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు భద్రతా కారణాల దృష్ట్యా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భద్రాచలం నుండి ఖమ్మం వైపు వెళ్ళు వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అనుమతి లేదని తెలిపారు. భద్రాచలం నుండి పాల్వంచ మీదుగా టేకులపల్లి, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళాలి. భద్రాచలం నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలు పాల్వంచ నుండి దమ్మపేట రోడ్మా దారం అన్నపురెడ్డిపల్లి ఎర్రగుంట వద్ద విజయవాడ రోడ్కు చేరుకొని వెళ్ళాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## యువతుల కోసం 'ప్లాటినమ్ ఎవారా' సమకాలీన ఆభరణాలు

**హైదరాబాద్, నవంబర్03(కెరటం ప్రతినిధి)**

మహిళలు ఎప్పుడూ మహారాణులే. ఆధునిక సమాజంలో అది కాస్త ఇంకా ఎక్కువనే చెప్పాలి. ఎందుకంటే, తమ మనస్సు చెప్పేది వింటూ సొంత మార్గాన్ని ఏర్పరచుకోవడానికి ఆధునిక మహిళలు వెనుకంజ వేయడంలేదు. ప్రయాణం అనేది స్వీయ ఆవిష్కరణతో ప్రారంభమవుతుంది. యువతులు తమ రెక్కలను 'బికమింగ్ మి' వైపు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ప్రయాణంలో ప్రతి మైలురాయి ప్రామాణికమైన లోహంతో మాత్రమే గుర్తించాల్సి ఉంది. ఈ విధంగా అరుదైన, విలువైనదిగా 'ప్లాటినమ్'ను గుర్తించవచ్చు. యువతుల ఎంపిక చేసుకునే లోహం సమకాలీన డిజైన్ తో ఉండాల్సిన అవసరం ఉంది.

# క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యత...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో ప్రత్యేక పూజలు..



**కొత్తగూడెం, నవంబర్03(కెరటం ప్రతినిధి)**

క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అన్ని మతాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యత కల్పిస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బట్టీల గుంపు గ్రామపంచాయతీ పరిధిలోని పాములపల్లి గ్రామంలో యేసుక్రీస్తు ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 13వ ఉపవాస ప్రార్థనల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని క్రైస్తవ సోదరులు పాస్టర్స్ శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమప్రాధాన్యత ఇస్తున్నారని సర్వ మతాల అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతున్నదని అన్నారు. అన్ని వర్గాలకు ఇస్తున్న తమ ప్రాధాన్యతతో తెలంగాణ సామరస్య వాతావరణ నెలకొల్పి అభివృద్ధిలో దూసుకుపోతుంది అన్నారు. రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంది అన్నారు. మనం ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

